మాజీ మహిళా ప్రజాప్రతినిధికి అసభ్య సందేశాలు!

- కోనరావుపేట పోలీసులకు ఫిర్యాదు
- ఇన్‌చార్జి డీఎస్పీ చంద్రశేఖర్ విచారణ

వేములవాడ, డిసెంబర్ 25: ఓ మాజీ మహిళా ప్రజాప్రతినిధితో మరో మాజీ ప్రజాప్రతినిధి అసభ్యకరంగా ప్రవర్తించడం కోనరావుపేట మండలంలో చర్చనీయాంశంగా మారింది. మండల కేంద్రానికి చెందిన ఆ మహిళకు ఫోన్ ద్వారా అసభ్యకరమైన, అభ్యంతరకరమైన సందేశాలు పంపించగా, ఆమె బుధవారం కోనరావుపేట పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. సదరు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు వేధింపుల కేసు నమోదైంది. గురువారం వేములవాడ ఇన్‌చార్జి, సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ బాధితురాలి ఫిర్యాదుపై విచారణ కూడా చేశారు. ఈ సందర్భంగా బాధితురాలు సదరు మాజీ ప్రజాప్రతినిధి తీరును అధికారులకు వివరించడంతోపాటు ఆవేదన కూడా లోనైనట్టు తెలిసింది. కేసులు నమోదయ్యాయని, ప్రస్తుతం విచారణ జరుగుతున్నదని కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

ఒంటి కాలుపై నిలబడి సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

ఒంటి కాలిపై నిలబడి నిరసనను తెలుపుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

కలెక్టరేట్, డిసెంబర్ 25 : ప్రభుత్వం వెంటనే స్పందించి, సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ బుధవారం ఒంటికాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. వినూత్న నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం 16వ రోజు కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులంతా ఒంటి కాలిపై నిలబడి సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలంటూ నినదించారు. విద్యాశాఖలో కీలకంగా ఉంటూ రెగ్యులర్ ఉద్యోగులకు ఏమాత్రం తీసిపోకుండా కష్టపడుతున్నామని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని, అంతవరకు పే స్కేల్ విధానం అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

చల్మెడ పరామర్శ

ముకుందరావును పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ

చందుర్తి, డిసెంబర్25 : మండలంలోని లింగంపేటకు చెందిన మాజీ గ్రామ ఉపసర్పంచ్ జలగం ముకుందరావుకు ఇటీవల మోకాళ్ల ఆపరేషన్ జరగగా, బుధవారం వారిని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు పరామర్శించారు. వారి వెంట జలగం కిషన్ రావు, మ్యాకల ఎల్లయ్య, చిలుక పెంటయ్య, ఏనుగుల శ్రీనివాస్, రమేశ్ రావు, రవి, లక్ష్మణ్, జలందర్, రాజు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

వేములవాడ, డిసెంబర్ 25 : వేములవాడ పట్టణంలోని గీత విద్యాలయం 2004-05 పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంజునాథ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఘనం జరుపుకున్నారు. ముందుగా విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. వేములవాడ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేశ్, కేవీ మహేశ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నరాల సౌజన్య, అప్పటి ఉపాధ్యాయులు రాజేందర్, దేవేందర్, శశికాంత్, రజిత, అమ్మాయి, రమేశ్, ప్రసాద్ హాజరయ్యారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్‌పోర్ట్ పోయినది

★భూక్య మహేష్, S/o. భూక్య రామోజీ, గ్రా॥ దేవునిగుట్ట తండా, మం॥ ఎల్లారెడ్డిపేట్, రాజన్న సిరిసిల్ల జిల్లా, నా పాస్‌పోర్టు నెం. K2584459 దేవునిగుట్ట తండా నుండి గొల్లపల్లికి ప్రయాణం చేస్తుండగా పోయింది. దొరికిన వారు సంప్ర॥ 96181 29910.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ప్రేమ, సౌభ్రాతృత్వమే ఏసు మార్గం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఊరూరా క్రిస్మస్ సంబురాలు
- చర్చిల్లో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థలను
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

చందుర్తి: కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాట టౌన్: చర్చిలో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి

చందుర్తి, డిసెంబర్ 25 : సహోదర ప్రేమ, త్యాగం, క్షమించేతత్వమే ఏసుక్రీస్తు మార్గమని, ప్రపంచమంతా కీర్తించే క్రిస్మస్ మానవాళికి అనుసరణీయమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. పాడిపంటలతో అలరారేలా ఏసుక్రీస్తును వేడుకుంటున్నట్లు తెలిపారు. క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా బుధవారం మూడపల్లెల్లోని గాస్పల్ ప్రేయర్ హాల్‌లో క్రిస్మస్ వేడులు నిర్వహించారు. కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఏసుక్రీస్తూ బోధనలు అనుసరణీయమని కొనియాడారు. ఇక్కడ వర్తమానికులు చిన్ని జోయల్, గాస్పల్ ప్రేయర్ హాల్ చర్చి వ్యవస్థాపకుడు గోలి నర్సింహరెడ్డి, పాస్టర్ గోలి అరుందాస్, మాజీ జడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, రామస్వామి, పుల్కం లచ్చయ్య, నారాయణ, కట్కూరి పర్శయ్య, కొమ్ము రాజనర్సు, బొడ్డు ప్రకాశ్, రాజేందర్, శ్రీనివాస్, నేరెళ్ల బాబు, దాస్, ప్రవీణ్, పుల్కం మధు, ప్రముఖ ఇన్‌చార్జి అకౌంటెంట్ గోలి కరుణాకర్, కనకరాజు, శాంసన్ ఉన్నారు.

వేములవాడ టౌన్ : వేములవాడ పట్టణంలోని బాలనగర్ చర్చి, మార్కండేయనగర్‌లోని చర్చిలో రెహబోతు చర్చిలో క్రిస్మన్ వేడుకలను నిర్వహించుకున్నారు. బాలయేసు జననాన్ని స్వాగతిస్తూ భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బాలనగర్‌లోని క్రీస్తు రాజు చర్చిలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాసరావ్, రామతీర్థపు రాజు శుభాకాంక్షలు తెలిపారు.

ముస్తాబాద్, డిసెంబర్ 25 : మండలంకేంద్రంతో వివిధ గ్రామాల్లో క్రిస్మస్ నిర్వహించారు. పలు గ్రామాల్లో ప్రార్థన మందిరాల్లో కేక్‌కట్ చేసి, స్వీట్లు పంపి ణీ చేశారు.

వేములవాడ రూరల్, డిసెంబర్ 25 : వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రాజుపల్లి, తిప్పాపూర్‌లో జరిగిన క్రీస్మస్ వేడుకల్లో ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంఘస్వామియాదవ్, కిరణ్‌తో పాటు ఫాస్టర్లు, క్రిస్టియన్ పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవ సోదరులు

బోయినపల్లి, డిసెంబర్ 25 : బోయినపల్లి చర్చిలో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై కేక్ కట్ చేసి, పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వన్నెల రమణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, చర్చి నిర్వాహకులున్నారు.

కోనరావుపేట, డిసెంబర్ 25 : మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి, చర్చికి వెళ్లి ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామాల్లోని పురవీధుల గుండా తిరుగుతూ యేసు సువార్తను వినిపించారు.

గంభీరావుపేట, డిసెంబర్ 25 : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. పాస్టర్‌లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 25 : మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో క్రిస్మస్ నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా బంధువుల ఇండ్లకు ఆహ్వానించిన క్రైస్తవులు ప్రత్యేక వంటకాలతో భోజనాలు ఏర్పాటు చేశారు.

ఇల్లంతకుంట, డిసెంబర్ 25 : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా ప్రార్థన మందిరాల పాస్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

ఏసు క్రీస్తూ జన్మదినం సందర్భంగా బుధవారం ఊరూరా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవులు పెద్ద సంఖ్యలో చర్చిలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు దైవ సందేశాన్ని వినిపిస్తూ, ఆయన సేవలను గుర్తు చేశారు. కేక్‌లు కట్ చేసి పంపిణీ చేశారు. కుటుంబ సభ్యులు, బంధువులంతా కలిసి విందు ఆరగించారు. ఆయాచోట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

గొల్లపల్లి సంగం చెరువులో పొలం చేసేందుకు మడ్లు కట్టిన స్థలం

'చెర'లో చెరువులు!

- అధికార పార్టీ నాయకుడి 'హస్తం'!
- నిన్న గాలన్ చెరువు, నేడు సంగం చెరువు
- రైతులు, గ్రామస్తులు అభ్యంతరం

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 25: పట్టా (ఎక్ పసల్) ఉందనే ముసుగులో నిబంధనలకు విరుద్ధంగా చెరువులో మట్టిని నింపి మడులు కట్టి యథేచ్ఛగా సాగు చేస్తున్న తీరుపై గొల్లపల్లి రైతులు, గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రెండ్రోజుల క్రితం గ్రామంలోని గాలన్ చెరువులో అచ్చుకట్టే ప్రయత్నం చేసి అధికారుల మందలింపుతో వెనక్కి తగ్గిన ఘటన మరువక ముందే, బుధవారం మరో అధికార పార్టీ నాయకుడు గొల్లపల్లిలోని సంగం చెరువులో మడి కట్టి పొలం దున్నుతుండడం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. గొల్లపల్లిలో 27 ఎకరాల విస్తీర్ణం ఉన్న గాలన్ చెరువులో ఓ వ్యక్తి అధికార పార్టీ మండల నాయకుడి అనుమతితో రెండ్రోజుల క్రితం మట్టిని నింపి సాగు చేసుకున్న ఘటనపై అదే గ్రామానికి చెందిన గోగూరి శ్రీనివాస్‌రెడ్డి ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అధికారులు వచ్చి పనులను నిలిపివేయించడంతో తనను శ్రీనివాస్‌రెడ్డి బెదిరించాడని సాగుకు పూనుకున్న నాయకుడు ఠాణాలో ఫిర్యాదు చేశాడు. ఇదిలా ఉండగానే అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు తాజాగా గొల్లపల్లిలోని సంగం చెరువులో మట్టిని నింపి, మడులుగా చేసి సాగుకు ప్రయత్నం చేస్తున్నాడని గోగూరి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం సోషల్ మీడియాలో పోస్టు చేయగా, సదరు అధికార పార్టీ నాయకుడిపై గ్రామస్తులు, రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే సంగం చెరువు మత్తడి పైభాగంలో నీటి ప్రవాహం వెళ్లే చోట మత్తడి సగ భాగం వరకు తిమ్మాపూర్‌కు చెందిన కొందరు రైతులు మడులు కట్టి సాగుకు పూనుకున్నారు. దీంతో మత్తడి పై భాగం కుంచుకు పోయిందని, గతంలోనే నీటి ప్రవాహం వెళ్లేందుకు అనుగుణంగా లేక మత్తడి తెగిపోయిందని, మళ్లీ ఇదేం కథ అని రైతులు మండిపడుతున్నారు. ఇలా పట్టా ఉందనే సాకుతో నిబంధనలకు విరుద్ధంగా చెరువులో అచ్చుకట్టే ప్రయత్నం చేస్తుండడం, మత్తడి పై భాగంలో సగభాగం వరకు రైతులు పొలాలు చేయడంతో చెరువు మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. దీనిపై ఇరిగేషన్ ఏఈ భాస్కర్‌రెడ్డిని వివరణ కోరగా, క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

రాజన్న ఆలయ ప్రాంగణంలో అపచారం

- మాంసాహారంతో కూడిన ఆహార ప్యాకెట్లు
- పంపిణీ చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

ప్యాకెట్‌లో చికెన్ కర్ర

వేములవాడ టౌన్, డిసెంబర్ 25: వేములవాడ రాజన్న ఆలయ ప్రాంగణంలో అపచారం జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు తమ పుట్టినరోజులతో పాటు, క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఉండే యాచకులు, నిరాశ్రయులకు మాంసాహారంతో కూడిన ఆహార ప్యాకెట్లను పంపిణీ చేయడం కలకలం రేపింది. ఆలయ పరిసరాల్లోకి మాంసాహారం తీసుకెళ్లవద్దనే నిబంధనలకు వ్యతిరేకంగా ప్రధాన ఆలయం సమీపంలోనికి వెళ్లి పంపిణీ చేయడం, ఆలయ యంత్రాంగం నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నది. మరీ ఇంత అలసత్వంగా ఉంటే ఎలా..? అంటూ పట్టణ ప్రజలు, బీజేపీ, విశ్వహిందూ పరిషత్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై ఈవోతో పాటు పోలీసులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషయం తెలుసుకొని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు ఆధ్వర్యంలో నాయకులు సంఘటనా స్థలానికి చేరుకుని మాంసాహారంతో కూడిన ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అదుపు తప్పి బైక్‌పై నుంచి పడి..

- యువకుడి మృతి
- బండలింగంపల్లిలో విషాదం

మహ్మద్ షాహిద్(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 25 : మండల కేంద్రంలో వ్యక్తిగత పని కోసం వెళ్లిన ఓ యువకుడు తన స్వగ్రామం బండలింగంపల్లికి బైక్ (మూడు చక్రాల స్కూటీ)పై వెళ్తున్న క్రమంలో అదుపుతప్పి కింద పడి తీవ్రగాయాల పాలు కాగా, హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఎస్ఐ అం దించిన వివరాలిలా ఉన్నాయి.. బండలింగంపల్లికి చెందిన దివ్యాంగుడైన మహ్మద్ షాహిద్ (26) తన వ్యక్తిగత పని కోసం ఎల్లారెడ్డిపేటకు వెళ్లి పని ముగించుకొని తన మూడు చక్రాల స్కూటీపై స్వగ్రామానికి బయలుదేరాడు. నారాయణపూర్ శివారులో స్కూటీ అదుపుతప్పడంతో కింద పడిపోగా తీవ్ర గాయాలయ్యాయి. అటు గా వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణికులు షాహిద్‌ను గుర్తించి చికిత్స కోసం మండల కేంద్రంలోని దవాఖానకు తరలించగా, అప్పటికీ పరిస్థితి విశమంగా ఉందని వైద్యులు చెప్పారు. దీంతో హుటాహుటిన హైదరాబాద్‌లోని గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడికి తల్లిదండ్రులున్నారు. ఈ మేరకు మృతుడి సోదరి ఆసియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

నివేశన స్థలాలకు రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలి

కలెక్టరేట్, డిసెంబర్ 25 : సిరిసిల్ల పట్టణంలో ప్రభుత్వం ఇచ్చిన నివేశన స్థలాలకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సిరిసిల్లలోని కార్మిక వాడలైన బివైనగర్, సుందరయ్యనగర్, ఇందిరానగర్, పద్మానగర్, రాజీవ్‌నగర్‌లో ప్రభుత్వం ఇచ్చిన నివేశ స్థలాలకు రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలని కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కేకే మహేందర్ రెడ్డికి మున్సిపల్ చేసిన తీర్మానంతో పాటు కాలనీ వాసుల సంతకాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఇప్పటికైనా మున్సిపల్‌లో కౌన్సిలర్ తీర్మానాన్ని పరిగణంలో తీసుకొని ప్రజల కష్టాలను ప్రభుత్వం గుర్తించి, వెంటనే సొంత భూమి కింద రిజిస్ట్రేషన్ చేసుకుని హక్కులు కల్పించాలని సీపీఎం తరపున కోరుతున్నామన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రమణ, అన్నల్‌దాస్ గణేశ్ పాల్గొన్నారు.

బీసీ యువజన సోషల్ మీడియా ఇన్‌చార్జి నియమాకం

నియమాకపత్రాన్ని అందజేస్తున్న మండల నేతలు

కోనరావుపేట, డిసెంబర్ 25 : జాతీయ బీసీ యువజన విభాగం మండల సోషల్ మీడియా ఇన్‌చార్జిగా బావుసాయిపేటకు చెందిన వంగాల సురేంద్రబాబు నియమాకమయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు దండు వినోద్, మండలాధ్యక్షుడు ఎక్కలదేవి జలెందర్ నియమాకపత్రానిన అందించినట్లుగా తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ సురేంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

ఆదర్శయూత్ క్లబ్ నూతన భవనం ప్రారంభం

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 25 : తంగళ్లపల్లి మండలకేంద్రంలోని ఆదర్శయూత్ క్లబ్ లోనూతనంగా నిర్మించిన భవనంను బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ భవనంను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ పర్సన్ వెలుముల స్వరూప, ఆదర్శయూత్ క్లబ్ అధ్యక్షుడు బత్తిని మల్లేశంగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. యువజన సంఘాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అంతకు ముందు వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జాలగం ప్రవీణ్, వైద్య శివప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరేళ్ల నర్సింగంగౌడ్, ఆదర్శ యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర శ్రీకాంత్, శ్రీధర్, మ్యాన నాగరాజు, రమేశ్, శ్రీనివాస్, మోరరాజు, బైరినేని రాము, తిరుపతిరెడ్డి, గడ్డం మధుకర్, తిరుపతి, లక్ష్మారెడ్డి, జగత్, రాజు, శ్రీకాంత్‌గౌడ్, ప్రశాంత్, ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

వీణవంక, డిసెంబర్ 25: బొంతుపల్లిలో ఆటోను టాటాఏస్ ఢీకొట్టిన ప్రమాదంలో ఓ మహిళ తీవ్రంగా గాయపడగా, నలుగురికి స్వల్ప గా యాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం.. మండలంలోని గంగారం గ్రామానికి చెందిన గసికంటి స్వరూప, పుల్లూరి కిరణ్, పుల్లూరి వీరమ్మ, అన్నారానికి చెందిన రామగిరి రవి, కరీంనగర్‌కు చెందిన రేణుకుంట అన్నపూర్ణ బుధవారం సమీప బంధువుల శుభకార్యానికి ఆటోలో మల్లన్నపల్లికి వెళ్లారు. తిరిగి వస్తుండగా బొంతుపల్లి గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న టాటాఏస్ ఢీకొనడంతో గసికంటి స్వరూపకు తీవ్ర గాయాలయ్యాయి. మరో నలుగురు స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయట పడ్డారు. తీవ్రంగా గాయపడి న స్వరూపను కరీంనగర్‌కు తరలిం చి, చికిత్స అందిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికి గల కా ర ణాలను తెలుసుకున్నట్లు సమాచారం.

యువ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

దుప్పట్లను పంపిణీ చేస్తున్న రూరల్ సీఐ శ్రీనివాస్

వేములవాడ రూరల్, డిసెంబర్ 25 : యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ స్టేషన్‌పరిధిలో యువఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టగా, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సీఐ మాట్లాడుతూ యువపౌండేషన్ ఆధ్వర్యం లో చేపడుతున్న సేవా కార్యక్రమాలు బాగున్నాయన్నారు. ఇప్పటికే పోలీస్, ఆర్మీ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు చాలా మంది పోలీస్ ఉద్యోగాలు సాధించారని గుర్తుజేశారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ యువతకు అదర్శంగా ఉండాలని సూచించారు. చలితీవ్రతతో బాధపడుతున్న నిరాశ్రాయులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువ ఫౌండేషన్ ఉద్యోగులు ప్రశాంత్, గంగరాజు, అరుణ్‌సింగ్, అరవింద్, రామ్, సాయి, రాకేశ్‌తో పాటు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించడం దుర్మార్గం

కలెక్టరేట్, డిసెంబర్ 25 : భారత రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు ప్రశంసిస్తుంటే, దానిని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అవమానించడం దుర్మార్గమని రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యాటకర్ల మనోజ్‌కుమార్ అన్నారు. బుధవారం నగరంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా శాఖ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డా. బీఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షాను తక్షణమే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. భారతకీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు అంబేద్కర్ దేశానికి చేసిన సేవలపై మాట్లాడాల్సిన బీజేపీ ప్రభుత్వం, రాజ్యాంగ నిర్మాతను కించపరచడం ఆపార్టీ దళిత సామాజికవర్గం పట్ల అనుసరిస్తున్న వైఖరికి నిదర్శనమని విమర్శించారు. మతతత్వ రాజకీయాలు చేస్తూ, విభజించి పాలించే విధానాన్ని అనుసరిస్తుండడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా తన పద్ధతులు మార్చుకుని వెంటనే బహిరంగ క్షమాపణ చెబుతూ అమిత్‌షాను తొలగించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఉమ్మడిజిల్లా ప్రతినిధులతో పాటు జిల్లా పదాధికారులు కడారి రాజయ్య, వైద్య రాజశేఖర్, సుదగోని మల్లేశం, అర్ష సత్యంరావు, తమ్మడవేని మొగిలయ్య, చల్లగొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బేషరతుగా క్షమాపణ చెప్పాలి

మానకొండూర్, డిసెంబర్ 25: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మానకొండూర్ అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా నాయకులు మండల కేంద్రంలో ఆందోళన చేపట్టారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఇస్కుల్ల అంజయ్య, సభ్యులు ఆరెపల్లి సుమన్, రామగిరి రాజు, గాజర్ల వెంకటేశ్, చందు, శేఖర్, కె. అర్జున్, వికాస్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి జయంతి

జయంతి వేడుకలను నిర్వహిస్తున్న నేతలు

వేములవాడ, డిసెంబర్ 25 : అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు వేములవాడ బీజేపీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ, విలువలతో కూడిన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం వాజ్‌పేయి అని కొనియాడారు. ప్రతిపక్షాలతో సైతం శభాష్ అనిపించుకున్న మహానేత వాజ్ పేయి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బీజేపీ పట్టణాధ్యక్షుడు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, రూరల్ మాజీ ఎంపీపీ బండ మల్లేశం, పిన్నింటి హన్మాండ్లు, వివేక్ రెడ్డి, గుడిసె మనోజ్, రేగుల రాజకుమార్, నామాల శేఖర్, బిల్ల కృష్ణ, నేరెళ్ల సాయికుమార్, మమిండ్ల లక్ష్మీరాజం, రేగుల శ్రీకాంత్, జవాజీ రాజశేఖర్, సగ్గు రాహుల్, నగేశ్, రమేశ్ ఉన్నారు.

కోనరావుపేట, డిసెంబర్ 25 : నాగారం గ్రామంలో మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పేయ్ జయంతి బీజేపీ జిల్లా కార్యదర్శి సురేందర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురి నేతలతో కలిసి కేక్‌కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేశారు. ఇక్కడ జిన్న అనిల్, ఆకుల నాగరాజు, మ్యాకల ప్రదీప్, గంగాధర్, పవన్ పాల్గొన్నారు.

ఇల్లంత